క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందేందుకు ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ, బీబీఏలాజిస్టిక్, బీఎస్సీ ఆనర్స్ కంప్యూటర్ సైన్స్ కోర్సులలో సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

రజతోత్సవ సభలను జయప్రదం చేయండి



నిజామాబాద్‌అర్బన్: డీటీఎఫ్ రజతోత్సవ మహా సభలను విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ అన్నారు. నగరంలో సోమవారం ఆయన రజతోత్సవ మహా సభల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డీటీఎఫ్ ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తయి 25వ వసంతంలోకి అడిగిడుతున్న సందర్భంగా మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా, మండల బాధ్యులు దాసు, రాందాసు, బాలరాజు, గంగ నర్సయ్య, షేక్ మదర్, విజయ్ కుమార్, శ్రీధర్, విజయ్‌కుమార్, రమేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

చక్కెర ఫ్యాక్టరీని తెరిపించండి



ఖలీల్‌వాడి: జిల్లాలో ఉన్న చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్లు సిరిపా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు నాయక్‌వాడి నర్సయ్య పేర్కొన్నారు. అర్సపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ ఉత్పత్తి చేస్తామంటున్నందున చెరుకుతో పాటు ముక్కిన బియ్యం, నూకలతో ఇథనాల్ ఉత్పత్తి చేసుకోవచ్చని రైతులందరూ ముక్తకంఠంతో తెలిపారన్నారు. ఫ్యాక్టరీని తెరిపిస్తే ఈ ప్రాంతాల్లో చెరుకు పండించిన రైతులకు మేలు జరుగుతుందన్నారు. 17న నగరంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నమన్నారు.

ఇంటింటికీ టీడీపీ ప్రచారం



ఖలీల్‌వాడి: ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని జ్యోతినగర్‌లో పార్టీ నేతలు ప్రచారం చేశారు. నిజామాబాద్ అర్బన్ ఇన్‌చార్జి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తుండటంతో సీఎం కేసీఆర్ రోజుకో పథకం పేరు చెప్పి ప్రజలను మభ్యపెట్టే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. నాయకులు శంకర్ ముదిరాజ్, అశోక్, ఫిరోజ్, హరీష్, సాయిలు, నాగేశ్వర్ రావు, ఆతీక్ పాల్గొన్నారు.

మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించాలి



ఖలీల్‌వాడి: మైనారిటీలకు డిక్లరేషన్‌లలో వారికి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్‌హందాన్ విన్నవించారు. సోమవారం హైదరాబాద్‌లోని పీసీసీ అధ్యక్షుడి నివాసంలో ఆయనను మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డితో కలిశారు. మైనారిటీలకు వచ్చే సంక్షేమ పథకాలను వివరించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, కాంగ్రెస్ సీనియర్ నేత సిరికొండ గంగారెడ్డి ఉన్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



నిజామాబాద్‌నాగారం: పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి, అసెంబ్లీ పార్లమెంట్లలో 50శాతం రిజర్వేషన్లను కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాయావార్ రాజేశ్వర్ పేర్కొన్నారు. నగరంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సోమవారం జిల్లా బీసీ హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. రాజేశ్వర్ మాట్లాడుతూ.. బీసీలకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 2లక్షల కోట్లు కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బీసీ బంధును అన్ని కులాలకు అందజేయాలని కోరారు. నాయకులు రమేష్, నీలకంఠం, నీలం గోవర్ధన్ చారి రేఖ, దుర్గాప్రసాద్, భాస్కర్, లింగం, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

కుటుంబాన్ని శక్తివంతంగా మార్చుకోవాలి

- ఈశ్వరీయ విద్యాలయం ఉమెన్స్ వింగ్ చైర్‌పర్సన్, నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ సవిత దీదీ (మౌంట్ అబు)



మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌కు పుస్తకాన్ని బహూకరిస్తున్న బ్రహ్మకుమారీలు

నిజామాబాద్ సిటీ: మహిళలలో అనేక శక్తి దాగి ఉంటుందని, ఈ శక్తితో తన కుటుంబాన్ని శక్తివంతంగా మార్చుకోవాలని ఈశ్వరీయ విద్యాలయం ఉమెన్స్ వింగ్ చైర్‌పర్సన్ నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ సవిత దీదీ(మౌంట్ అబు) అన్నారు. రాజస్థాన్ రాష్ట్రం మౌంట్ అబు నుంచి డాక్టర్ సవిత, హైదరాబాద్ సబ్ జోనల్ ఇన్‌చార్జి బ్రహ్మకుమారీ కుల్‌దీప్ దీదీల ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలో మూడురోజుల పాటు జరిగే కార్యక్రమాలు ప్రారంభించారు. ఈసందర్భంగా నగరంలోని మహిళ కళాశాల కంఠేశ్వర్, మేర్‌భవన్, స్నేహ సొసైటీ, కంఠేశ్వర్‌లోని ఆరోగ్య రక్ష కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కుటుంబంలో శాంతిని, సంతోషాన్ని పెంపొందించటం, పిల్లల సమస్యలకు పరిష్కారాలు, మహిళల విద్య, ఆరోగ్యం, భద్రత, మహిళలపై హింసను అరికట్టడం, ఆధ్యాత్మికత, మెడిటేషన్ ద్వారా అంతరిక శక్తుల వికాసం ప్రసంగాలు వినిపించారు.

108 జంటలతో అర్చకాలు...

నిజామాబాద్ రూరల్ మండలం లింగేశ్వర గుట్టపై 108 జంటలతో నిర్వహించిన అర్చక కార్యక్రమంలో దీదీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా సునీత బహెన్ జీ మాట్లాడుతూ.. మహిళలకు తమ శక్తులపై అవగాహన కల్పించేందుకు ఈ నెలా 2న హైదరాబాద్ గచ్చిబౌలిలో క్యాంపెన్ ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 108 కార్యక్రమాలు చేసే లక్ష్యంగా క్యాంపెన్ జరుగుతుందన్నారు. అనంతరం కృష్ణవేణి దీదీ మెడిటేషన్ చేయించారు. రశ్మిక, యోగిని, బిందు, పుష్ప, రూప దీదీలు తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌అర్బన్: పాలిటెక్నిక్ కళాశాలలో ఈశ్వరి బ్రహ్మకుమారీ ఆధ్వర్యంలో కుటుంబం సమర్థవంతంగా చేయడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈశ్వరి బ్రహ్మకుమారీస్ విభాగం ఇన్‌చార్జి లక్ష్మి బెహెన్, మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ ,ఈశ్వరి బ్రహ్మకుమారి నిర్వాహకులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భారత నిర్మాణమే మనందరి సంకల్పం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

నిజామాబాద్ సిటీ: మనం కోల్పోయిన భూభాగాలన్నింటినీ ఏకం చేసి, అఖండ భారత నిర్మాణమే భారతీయులందరి సంకల్పం కావాలని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ శివ కుమార్ పేర్కొన్నారు. నగరంలోని బస్వా గార్డెన్‌లో సోమవారం ఇందూరు నగర అఖండ భారత్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో వీరుల పోరాటాలు, త్యాగాలు, బలిదానాల ద్వారా 14 ఆగష్టు 1947లో స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. కానీ సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక అసమర్థ రాజనీతి వల్ల భారత్ 1948లో ఆజాద్ కాశ్మీర్, 1962లో అక్సాయ్ చిన్ ప్రదేశాలను కోల్పోయిందన్నారు. తెయూ ప్రొఫెసర్ శ్రీనివాస్, నగర సంఘ చాలక్ శ్రీనివాస్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో జెండావిష్కరణ సమయాలు

ఖలీల్‌వాడి: జిల్లాకేంద్రంలో ఉదయం 9.45 గంటలకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనమంతు కలెక్టర్ కార్యాలయంలో జెండా ఎగరవేస్తారు. సీపీ కార్యాలయంలో ఉదయం 8:30 గంటలకు, పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో 8.45 గంటలకు, ఉదయం 9.15 గంటలకు ఐజీపీ రెసిడెన్షియల్‌లో ఆయా విభాగాల అధికారులు జెండాను ఎగురవేయనున్నారు.

మినీ ట్యాంక్‌బ్యాండ్‌పై దుకాణాలకు టెండర్లు పూర్తి

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన మినీ ట్యాంక్ బండ్(రఘునాథచెరువు)పై దుకాణాలకు టెండర్ల ప్రక్రియ నిర్వహించారు. మొత్తం ఐదు దుకాణాలకు 19 మంది ముందుకు వచ్చారు. ఓపెన్ వేలం పాట నిర్వహించగా ఐదుగురికి దుకాణాలు దక్కాయి. ఇందులో టిఫిన్ సెంటర్, టీ, స్నాక్స్, బేకరీ, కిరణాషాపులు ఉన్నాయి.

ఘనంగా తీజ్ ఉత్సవాలు



గోధుమబుట్టలతో యువతులు, తండా పెద్దలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప గ్రామపంచాయతీ పరిధిలోగల తండాలో సోమవారం గిరిజనులు తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యువతులు భక్తిశ్రద్ధలతో పూజించిన గోధుమ బుట్టలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. జగదాంబ మాతా, సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక భోగ్ బండార్ నిర్వహించారు. అనంతరం గోధుమబుట్టలను చెరువులో నిమజ్జనం చేశారు. మండల కో–ఆప్షన్ సభ్యుడు అజీమ్, తండాపెద్దలు అంబర్ సింగ్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాం నాయక్, కెతావత్ సదు నాయక్, రవి, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన



ధర్పల్లి: మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో లక్ష్మణ్, గృహలక్ష్మి పథకం దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు విచారణ చేపట్టారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా, పొరపాట్లకు తావు లేకుండా విచారణ చేస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు. అర్హులైన వారి జాబితాను ఉన్నతాధికారులకు పంపిస్తామని వారు తెలిపారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

బోధన్‌టౌన్(బోధన్): నిజాం దక్కన్ షుగర్స్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తు కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 10వ రోజు కొనసాగాయి. పలు కార్మిక సంఘాల నాయకులు వీరికి మద్దతు తెలిపారు. రాష్ట్రంలో సబ్బండ వర్గాలను ఆదుకునే ప్రభుత్వం కార్మికులను ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఫ్యాక్టరీ కార్మికులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బీఆర్‌ఎస్ నాయకుల సంబురాలు



మోపాల్: నుడా చైర్మన్‌గా ఈగ సంజీవ్‌రెడ్డిని నియమించడంపై బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ 5వ డివిజన్‌లో సంజీవ్‌రెడ్డి నివాసం వద్ద సోమవారం సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. నాయకులు, ప్రజాప్రతినిధులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, నర్సారెడ్డి, పల్లె శ్రీను, జయకృష్ణ, సాయిరెడ్డి, గంగాధర్ , సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహన్ని మంగళవారం ఆవిష్కరించనున్నట్లు నవయువ యూత్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొ. కాశీం, జెడ్పీటీసీ జగన్ రానున్నట్లు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కును జెడ్పీటీసీ జగన్ అందజేశారు. సర్పంచ్ బొబ్బిలి రాజు, ఉపసర్పంచ్ గోగు మోహన్‌రెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



ధర్పల్లి: మండలకేంద్రంలోని సత్యసాయి సేవాసమితి సాయి సదన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి సోమవారం ప్రారంభించారు. వీడీసీ చైర్మన్ రాజేశ్వర్, సత్యసాయి సేవాసమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా ఎంపికైన రాజుకు సన్మానం




సిరికొండ: సివిల్ ఎస్సైగా ఎంపికై న కొండూర్ గ్రామానికి చెందిన సబ్బని రాజును సోమవారం అతడి మిత్రులు సన్మానించారు. సంజీవ్, శ్రీధర్, లోకేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి..

సుభాష్‌నగర్: ఇటీవల కోరుట్లలో జరిగిన పద్మశాలీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభ విజయవంతం చేసినందుకు సభ కన్వీనర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్యను బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కమిటీ పక్షాన సోమవారం పార్టీ కార్యాలయంలో సన్మానించారు. నాయకులు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, గద్దె భూమన్న, యామద్రి భాస్కర్, స్వామి యాదవ్, నాగరాజు, బంటు రాము, ఇప్పకాయల కిషోర్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



జక్రాన్‌పల్లి: మండలంలోని చాంద్‌మియాబాగ్ తండాలో బీఆర్‌ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు రాజ్ నాయక్ తల్లి మృతి చెందారు. దీంతో అంత్యక్రియలకు జెడ్పీటీసీ జగన్ హాజరై, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, నోట్ బుక్కులను ఉపసర్పంచ్ జగదీష్ సోమవారం పంపిణీ చేశారు. నాయకులు సాయిరెడ్డి, శ్రీనివాస్, హెచ్‌ఎం శోభ, ఉపాధ్యాయులు ప్రేమ్‌లాల్, ప్రసన్నకుమారి, తదితరులు ఉన్నారు.

నియామకం

జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్‌గా యాదగిరి



ఖలీల్‌వాడి: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్‌గా కేతావత్ యాదగిరి నియమితులయ్యారు. ఈమేరకు ఏఐసీసీ ఆదివాసి గిరిజన చైర్మన్ శివాజీ రావు మోగే, టీపీసీసీ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తేజావత్‌లు సోమవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా పార్టీ శ్రేణులకు యాదగిరి ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

శివసేన ఉత్తర తెలంగాణ ఇన్‌చార్జిగా శ్రీహరి



నిజామాబాద్‌నాగారం: శివసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉత్తర తెలంగాణ ఇన్‌చార్జిగా జిల్లాకు చెందిన శ్రీహరి పన్నంవార్ నియమితులయ్యారు. తనను నియమించిన ఉద్ధవ్ ఠాక్రే, రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ బాత్రాజ్‌లకు శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో శివసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తాననీ ఆయన పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష



వేల్పూర్: తెలంగాణాకు సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మోర్తాడ్, ఏర్గట్ల మండలాలకు చెందిన మైనారిటీ నాయకులు సోమవా రం మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి వారికి పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ప్రశాంత్‌రె డ్డి మాట్లాడుతూ.. మైనార్టీలను గత ప్రభుత్వాలు ఓ టు బ్యాంకుగా వాడుకున్నాయని, కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు.

అమర వీరులను గౌరవించాలి



మిట్టాపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

డిచ్‌పల్లి: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను గుర్తించడం, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి విధి అని మిట్టాపల్లి సర్పంచ్ తేలు గణేష్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మిట్టాపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ఆధ్వర్యం మేరీ మట్టి.. మేరీ దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అమర వీరులకు నివాళులర్పించారు. ఎంపీటీసీ బాలగంగాధర్, ఎంఎస్‌సీ చెర్మన్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు రాజేశ్వర్, బీఆర్‌ఎస్ నాయకులు ఒడ్డెం నర్సయ్య, కిషన్, హెచ్‌ఎం సత్యప్రకాష్ పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి



రాజీవ్‌గాంధీ సద్భావన యాత్రకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

ఖలీల్‌వాడి: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశాభివృద్ధికి ఎంత కృషి చేశారని, ఆయన సేవలు మరువలేనివని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవ వేణు అన్నారు. తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వెళ్తున్న రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సోమవారం నగరానికి చేరుకుంది. ఈసందర్భంగా యాత్రకు ఆయన స్వాగతం పలికి, మాట్లాడారు. రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. రాజీవ్ గాంధీ ఆలోచనలు, ఆశయాలు ఎంతోమందికి ఆదర్శమన్నారు. దేశం అన్ని రంగాలలో ముందుండి ప్రపంచ స్థాయిలో నిలిచింది అంటే రాజీవ్ గాంధీ దీర్ఘకాలిక ప్రణాళికతోనే సాధ్యమైందన్నారు. నాయకులు రత్నాకర్, జావిద్ అక్రమ్, వేణురాజ్, రోహిత్, అబుద్ బిన్, రామకృష్ణ, నరేందర్ పాల్గొన్నారు.

‘29న చలో హైదరాబాద్’



మాట్లాడుతున్న భూమన్న

సిరికొండ: కేంద్రం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 29న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించన్నుట్లు జిల్లా అధ్యక్షుడు భూమన్న, కార్యదర్శి దాసు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ద్రోహం చేస్తుందని విమర్శించారు. నాయకులు ఖాజామోహీనోద్దీన్, మురళి, సూర్యశివాజీ, బాలయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలి



మాట్లాడుతున్న ఎంపీపీ బుద్దె సావిత్రి

బోధన్‌రూరల్(బోధన్): అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీపీ బుద్దె సావిత్రి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పనుల పురోగతిని అధికారులు సభలో వివరించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వారి గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని ఎంపీపీ సూచించారు. వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, ఎంపీడీవో పర్బన్న, ఎంపీవో మధుకర్ పాల్గొన్నారు.

మట్టి పరీక్షలు చేయించాలి

వర్ని: ప్రతి సంవత్సరం రైతులు మట్టి పరీక్షలను చేయించాలని రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సురేష్ సూచించారు. చందూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం నా నేల – నా దేశం వారోత్సవాల్లో భాగంగా రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. రైతులు శాస్త్రజ్ఞుల సూచనల మేరకు వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులను పొందవచ్చునన్నారు. భూసారం నిర్వహణ, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల ప్రాముఖ్యత, నేల సారం పెంపొందుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. శాస్త్రవేత్తలు విజయ్ కుమార్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, చందూర్ సహకార సంఘం అధ్యక్షుడు అశోక్, ఏఈవో సౌజన్య, మాధవరావు, ఉపసర్పంచ్ శేఖర్, రాంరెడ్డి, రుక్మిణి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	74,600
22 క్యారెట్స్	56,547		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	30	50	దోసకాయ	20	30
దొండకాయ	30	50	ఆలుగడ్డ	15	30
జిర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 భోళాశంకర్(తెలుగు)- 10.20 1.20,4.30,7.35 , 10.40
స్క్రీన్-2 గద్దర్–2(హిందీ)-10.00,1.10,7.20 ఓఎంజీ-2(హిందీ)-4.20 10.30
స్క్రీన్-3 జైలర్(తెలుగు)- 10.00,4.20,7.30 10.40 -ఉస్తాద్(తెలుగు)-1.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 గదర్–2(హిందీ) -11.15 భోళాశంకర్(తెలుగు)-2.50, 6.10, 9.30
స్క్రీన్-2 జైలర్(తెలుగు)-11.45,3.10,6.35 10.00
స్క్రీన్-3 ఓఎంజీ-2(హిందీ)-12.30 బ్రో(తెలుగు)-3.50 గదర్–2(హిందీ)- 6.45 10.20
స్క్రీన్-4 రాఖీ ఔర్ రాణికి ప్రేమ్ కహాని(హిందీ)- 12.05 ఓఎంజీ-2(హిందీ)-3.40,10.15 ఉస్తాద్(తెలుగు)7.00

దేవి బ్రో (తెలుగు)
నటరాజ్ గదర్–2(హిందీ)
లలితామహల్ భోళా శంకర్(తెలుగు)
విజయ్ జైలర్(తెలుగు)